నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 16 డిసెంబర్ 2023 | www.navatelangana.com

టీచర్ మృతదేహానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-జోగిపేట

తాలెల్మా గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జోగిపేట పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు పిట్ల రాజ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకుని.. టీచర్స్ ఎమ్మెల్సీ కూర రగోతంరెడ్డి శుక్రవారం సాయంత్రం మృతుడి ఇంటికి వచ్చి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట పి ఆర్‌టిఓ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ. మా అన్నయ్య, మండల విద్యాధికారి కృష్ణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరోత్తం, రాజమల్లు, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గొడవను ఆపడానికి వెళ్లిన వ్యక్తిపై కత్తితో దాడి



నవతెలంగాణ-జహీరాబాద్

తాగిన మైకంలో భార్యతో భర్త గొడవపడుతుండగా.. ఆపడానికి ప్రయత్నించిన ఓ వ్యక్తిపై కత్తితో దాడి జరిగింది. ఈ ఘటన జహీరాబాద్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకున్నది. జహీరాబాద్ సీఐ బి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి వలస కూలీలుగా వచ్చిన ప్రవీణ్ రాజ్ గురువారం సాయంత్రం కల్లు తాగి తన భార్యతో గొడవపడుతున్నాడు. ఆ సమయంలో ప్రవీణ్‌రాజు తల్లి బబ్లీ బాయి, అదే తెగకు చెందిన సాత్విక్ షిండేలు ఆ గొడవను ఆపడానికి ప్రయత్నించారు. కాగా తమ కుటుంబ విషయాల్లో ఎందుకు తలదూర్చుతున్నావంటూ సాత్విక్ షిండేపై ప్రవీణ్‌రాజు కత్తితో దాడి చేశాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి వైద్యశాలకు తరలించారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని వైద్యులు తెలిపారు. దాడికి పాల్పడిని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



వేస్ట్ డీకంపోజర్‌తో అద్భుత ఫలితాలు

- రసాయన అవశేషాలతో పట్టుపురుగులకు నష్టం
- డబ్ల్యూడిసితో రసాయన అవశేషాల ప్రభావం తగ్గుతుంది
- ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-నంగునూర్

భూమిలో పేరుకుపోయిన రసాయన అవశేషాలను కుళ్లబెట్టడంతో పాటు భూమిని సారవంతం చేయడంలో వేస్ట్ డీ కంపోజర్ (డబ్ల్యూడీసీ) అద్భుతంగా పనిచేస్తుందని ములుగులోని ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వినోద్ కుమార్ రిటైర్డ్ శాస్త్రవేత్త ప్రవీణ్ కుమార్ అన్నారు. వేస్ట్ డీకంపోజర్ ఉపయోగించి పట్టు సాగు చేస్తున్న ముంద్రాయి రైతు రాగుల రాజు వ్యవసాయ క్షేత్రం వద్ద శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుపురుగులకు నాణ్యమైన మల్బరీ ఆకులు మేతగా వేసినప్పుడే పంట దిగుబడి నాణ్యతతో వస్తుందన్నారు. భూమిలో రసాయన అవశేషాలు పేరుకొని ఉండటం వల్ల అందులోని మల్బరీ ఆకును పురుగులకు మేతగా వేయడం వల్ల పురుగులు వాంతి చేసుకోవడం, గూళ్ళు సరిగా అల్లుకోకపోవడం, కొన్నిసార్లు పురుగు చనిపోవడం వంటి సమస్యలు రైతులకు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్య నుంచి బయటపడడానికి రైతులు వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని సాయిల్ అప్లికేషన్ చేసుకోవడం వల్ల రసాయన అవశేషాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. పట్టు సాగులో రసాయన ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు వాడుతూ సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అనంతరం వేస్ట్ డీకంపోజర్ తయారీ విధానం పై రైతులకు అవగాహన కల్పించారు మల్బరీ ఆకును కోసి కట్టలు కట్టే యంత్రం పనితీరుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిహెచ్ఎస్ఓ సునీత, పట్టు పరిశ్రమ అధికారి ఇంద్రసేనారెడ్డి, ములుగు ప్రాంతీయ పరిశోధన కేంద్రం సాంకేతిక విభాగం అధికారులు రాఘవేందర్, తుయమణి, పట్టు పరిశ్రమ అధికారులు రేణు శర్మ, లింగం, మల్లయ్య జిల్లా పట్టు రైతుల సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య వెంకటరామిరెడ్డి, గౌరవాధ్యక్షుడు నర్సింలు రైతులు పాల్గొన్నారు.

గాడి తప్పిన విద్యాశాఖ



- జిల్లా అంతటా ఇంచార్జీ ఎంఈఓలే
- జీహెచ్ఎంలు కూడా సగం ఇంచార్జీలే
- సమీపిస్తున్న వార్షిక పరీక్షలు
- వంద శాతం ఉత్తీర్ణత ఎలా సాధ్యం
- నిలిచిన పదోన్నతులు

పర్యవేక్షణ లోపంతో విద్యా శాఖ గాడి తప్పుతోంది. జిల్లాలో ఇంచార్జీ ఎంఈఓలు తప్ప రెగ్యులర్ బాధ్యులే లేరు. పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో సబ్జెక్ట్ టీచర్లకే జీహెచ్ఎంలుగా నియమించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తు న్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షలకు ప్రిపరేషన్ చేయడ ంలో అశ్రద్ధ కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి. అందు కోసం తగిన రీతిలో విద్యా బోధన కొనసాగాలి. పరీక్షలకు ప్రిపరే షన్ చేయడం, విద్యార్థులకు అదనపు క్లాసులు తీసుకోవడం, స్టడీ అవర్స్ పెంచడం వంటివి జరగాలి. విద్యా సంవత్సరం క్యాలెండర్ ఉన్నప్పటికీ ఆచరణలో అది అమలు కాని పరిస్థి తులున్నాయి. విద్యతో పాటు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం, అల్పాహారం అందించే పనుల్ని కూడా చక్కబెట్టాలి. కానీ..! ఒక మండలానికి ఇంచార్జీ ఉన్న ఎంఈఓలకు అదనంగా రెండు మూడు మండలాల బాధ్యతలు కూడా ఇవ్వడంతో వారంతా ఏ పనినీ సరిగ్గా చేయలేని పరిస్థితులున్నాయనే అభిప్రాయముంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో 28 మండలాలు న్నాయి. వీటిల్లో 846 ప్రాథమిక పాఠశాల లు, 199 ప్రాథమికోన్నత పాఠశాలలు, 203 ఉన్నత పాఠశాలలు కలిపి 1262 స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో లక్షా 20 వేల మంది వరకు విద్యా ర్థులు న్నారు. మెదక్ జిల్లాలో 923 పాఠశాలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 976 పాఠశాలలున్నాయి. మూడు జిల్లాల్లో కలిపి 3161 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిల్లో 3.50 లక్షల మంది వరకు విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. వీటిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం మన ఊరు మన బడి పేరిట 12 రకాల మౌళిక సదుపాయాల్ని కల్పించేందుకు పనుల్ని చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. ఇటీవల గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశా లల్లోనూ అల్పాహారం అందించే పథకాన్ని కూడా ప్రారంభించింది.

ఇంచార్జీలతో లోపించిన పర్యవేక్షణ..

మూడు జిల్లాల్లోనూ మండల విద్యా అధికారి పోస్టుల్లో రెగ్యులర్ బాధ్యులు కాకుండా ఇంచార్జీలే ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలో 28 మండలాలుంటే 12 మంది ఎంఈఓలే ఇంచార్జీలుగా ఉన్నారు. వీరిలో ఒక్కొక్కరికి రెండు మూడు మండలాల ఇంచార్జీ బాధ్యతలున్నాయి. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టారు. జోన్-2 పరిధిలోని జిల్లాల్లో కేవలం జీహెచ్ఎంల బదిలీలు మాత్రమే జరిగాయి. మిగతా బదిలీలతో పాటు పదోన్నతులు నిలిచిపోయాయి. దీంతో చాలా చోట్ల ఇంచార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 203 ఉన్నత పాఠశాలుండగా కేవలం 130 మంది మాత్రమే జీహెచ్ఎంలున్నారు. మిగతా చోట్ల సబ్జెక్ట్ టీచర్లను ఇంచార్జీలుగా నియమించారు. ఒక మండల స్థాయి విద్యా అధికారి ఆ మండలంలోని ప్రభుత్వ పాఠశాలన్నిటినీ పర్యవేక్షించాలి. రెగ్యులర్‌గా ఉపాధ్యాయల హాజరు, పాఠ్యాంశాల బోధన, మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాల అమలు ఇవన్నీ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలి. విద్యార్థుల హాజరు, పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రిపరేషన్ జరిగేలా చూడాలి. ఇన్ని బాధ్యతల్ని నిర్వహించాల్సిన ఎంఈఓలకు అదనంగా రెండు మూడు మండలాలకు అదనంగా పని అప్పజెప్పడంతో వాటి పర్యవేక్షణ చూడలేకపోతున్నారు.

సమీపిస్తున్న వార్షిక పరీక్షలు..

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. పదో తరగతి బోర్డ్ పరీక్షలు మార్చిలో జరగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన కుంటుపడింది. ఈ ఏడాదిలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీంతో పాఠ్యాంశాల బోధనలో జాప్యం జరుగుతూ వస్తోంది. ఆయా సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశాల్ని బోధించడంలో వెనుకబాటు ఉంది. పైగా పదో తరగతిలో మూడు జిల్లాల్లోనూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలంటే ఎంఈఓలు, జీహెచ్ఎంలు నిరంతరం ఇదే పనిగా పర్యవేక్షణ చేయాలి. ఎంఈఓలైతే వారి మండలాన్ని, జీహెచ్ఎంలైతే వారు చూసే స్కూల్ బాధ్యతను వంద శాతం నిర్వర్తించాలి. అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించడం వీలవుతుంది. కానీ..! ఒక్కొక్కరికి అదనంగా మండలాలు, స్కూల్స్ ఇంచార్జీ ఇవ్వడంతో దేనికీ న్యాయం చేయలేని పరిస్థితులున్నాయి. పైగా ఉపాధ్యాయులు జిల్లా కేంద్రాలైన సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కేంద్రం నుంచి ఆయా పాఠశా లలకు వెళ్లి వస్తున్నారు. ఎంఈఓలు కూడా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఉంటూ మండలాలకు వెళ్తున్నారు. దీంతో విద్యా బోధన, మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాల అమలు ఇష్టారాజ్యంగా సాగుతుందనే అభిప్రాయాలున్నాయి. గత సంవత్సరం సాధించిన ఉత్తీర్ణతను కూడా కాపాడుకుంటే చాలనే చర్చ నడుస్తుంది.



ఈకేవైసీ కోసం తిప్పలు..

- ఉదయం 6 నుంచి పడికాపులు
- సద్దన్నం తెచ్చుకుని గ్యాస్ ఏజెన్సీ వద్ద తింటున్న వినియోగదారులు

నవతెలంగాణ-కౌడిపల్లి

ఈకేవైసీ కోసం మండల కేంద్రమైన కౌడిపల్లి, చిలిపిచేడు మండలాల వినియోగదారులు కౌడిపల్లి లోని హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వద్ద బారులు తీరారు. ఈ కేవైసీకి గడువు ఏమీ లేదని అధికారులు చెప్పినప్పటికీ గ్రామాల్లో ఈ కేవైసీ సమయం లేదని ప్రచారం జరగడంతో పాటు 500 కే గ్యాస్ ఇస్తారని గ్రామాల్లో ప్రచారం జరగడంతో గురువారం గ్యాస్ ఏజెన్సీ వద్ద రెండు మండలాలకు చెందిన 300 మంది వినియోగదారులు బారులు తీరారు. కొందరు ఈకేవైసీ చేయించుకోగా మరికొందరు సమయం లేకపోవడంతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. సిలిండర్‌కు వచ్చేవారు గ్యాస్ బుక్ ఆధార్ కార్డు వెంటబెట్టుకొని రావాలని గ్యాస్ ఏజెన్సీ డీలర్ పురుషోత్తం తెలిపారు. ప్రతి ఒక్కరికి తంబు తీసుకొని గ్యాస్ అందజేస్తున్నామన్నారు. ఈ కేవైసీ సమయం ఉందని చెబుతున్నా కానీ వినియోగదారులు వినకుండా వస్తున్నారని తెలిపారు. వినియోగదారులు వరి నాట్ల సమయంలో పనులు వదులుకొని ఈ కేవైసీ చేసుకొని వేలిముద్ర పెట్టి ఈసారి గ్యాస్ తీసుకుంటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన 500 కే గ్యాస్ కు ఎలిజిబుల్ అవుతారని గ్రామాలలో ప్రచారం జరగడంతో వినియోగదారులు వినకుండా గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నామని వినియోగదారులు తెలిపారు. వెలిముద్ర చేసుకోకుండా ఈసారి గ్యాస్ తీసుకోకుంటే 500 కే గ్యాస్ పథకం రాదని వినియోగదారులు తెలిపారు. అదేమీ కాదని గ్యాస్ డీలర్ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా పెద్ద ఎత్తున వినియోగదారులు ఏజెన్సీ వద్ద తిండి తిప్పలు లేకుండా దాహంతో అలమటిస్తూ ఆకలికి ఇబ్బంది పడుతూ ఎండలోనే పడిగాపులు కాస్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన మహిళలు సద్దన్నం తెచ్చుకుని గ్యాస్ ఏజెన్సీ వద్దనే మధ్యాహ్నం అన్నం తింటూ పడిగాపులు కాస్తున్నారు. సద్దన్నం తెచ్చుకోని వారు హోటళ్లలో తింటున్నామని వినియోగదారులు తెలిపారు. ఇతర మండలాలకు చెందిన మహిళలు ఆటో అద్దెకు మాట్లాడుకుని ఆటోలో వచ్చి ఏజెన్సీ వద్ద పడి కాపులు కాస్తున్నారు.

4వ రోజుకు తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-సిద్దిపేట

8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని కోరుతూ గ్రామీణ తపాల ఉద్యో గులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లా డుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని, యస్.డి. బి.ఎస్. కుజిడియస్, కాంట్రీబ్యూషన్ 10 శాతం, డిపార్ట్మెంట్ 10 శాతం కాంట్రిబ్యూషన్ ఇవ్వాలని కోరారు. టార్గెట్, జి.డి.యస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్నిరకాల వేదింపులను ఆపివే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్ రెడ్డి, శంకర్, రంగాచారి, బాబు, రమేష్, కనకయ్య భార్గవి, మీన, శ్రీలత, శానూర్ భేగం, తిరుపతి రెడ్డి, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రతీ ఒక్కరికీ చేరేలా చూడాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పౌసుమి బసు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు గ్రాస్ రూట్ లెవెల్ చేరుకోవాలన్నదే విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మెదక్ కలెక్టరేట్‌లోని వీడియో సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులతో విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర పై శుక్రవారం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలైన ఆయుష్మాన్ భారత్- పి ఎం జె ఏ వై, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, దీన్ దయాల్ అంత్యో దయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ), పీఎం పోషన్ అభియాన్, హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్, సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజెస్ ఏరియాస్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం ప్రనామ్, నానో ఫెర్టిలైజర్ పథకాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ అవగాహన కల్పించడంతోపాటు ఎవరైనా అర్హులు ఉంటే.. వారు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర (కేంద్ర ప్రభుత్వ పథకాల) ప్రచార రథాలను నేడు(శనివారం) సాయంత్రం నాలుగు గంటలకు భారత ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు. జిల్లాకు 10 (ఐఈసీ వ్యాన్స్) ప్రచార రథాలు కేటాయించారని.. ఆ వాహనాల్లో ప్రైమ్ మినిస్టర్ మెసేజ్ ఆడియో వీడియోతో ఉంటుందన్నారు. నేటి నుంచి వచ్చే నెల(జనవరి) 25 వరకు ప్రతిరోజు ఒక్కో వాహనం రెండు గ్రామపంచాయతీలకు వెళ్తుందన్నారు. అందుకు రూట్ మ్యాప్, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని వెళ్లాలన్నారు. ప్రజలు ఈ క్యాంపులకు హాజరయ్యేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ 17 పథకాల గురించి అవగాహన కల్పించాలని, ఆయా పథకాలలో ఏ విధంగా లబ్ది పొందుతున్నారు.. ఏ విధమైన లాభం జరుగుతుందన్నదన్నది లబ్దిదారుల వ్యక్తిగత అనుభవాలను అందరితో పంచుకునేలా చూడాలన్నారు. ముందస్తు సమాచారం ఇచ్చి, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. సంకల్ప్ యాత్ర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఐటీ ప్లాట్ ఫామ్‌లలో ప్రి - ఈవెంట్ సమాచారాన్ని అప్లోడ్ చేయాలని కోరారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 10 మొబైల్ వ్యాన్స్ వచ్చాయని, షెడ్యూల్ మేరకు ప్రతి వాహనం ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలను కవర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయిలో ఒక రోజు ముందుగా టామ్ టామ్ చేసి ప్రజలకు తెలియ జేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానిం చాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా పథకాలకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. రిపోర్ట్స్ అన్ని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు.

మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 10 మొబైల్ వ్యాన్స్ వచ్చాయని, షెడ్యూల్ మేరకు ప్రతి వాహనం ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలను కవర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయిలో ఒకరోజు ముందుగా టామ్ టామ్ చేసి ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, డీఆర్ఓ నగేష్, ఎల్‌డీఎం గోపాల్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ వనజాత, డీపీఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఇఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, ఉద్యానశాఖ డీడీ వెంకటేశ్వర్లు,మెదక్‌లో డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎంఅండ్ హెచ్ఓ చందు నాయక్, డిఏఓ గోవింద్, డిఇఓ రాధా కిషన్, డిపిఓ సాయిబాబా, జడ్పీ సీఈఓ శైలేష్, ఉద్యాన శాఖ డిడి నర్సాసయ్య, డిడబ్ల్యుఓ బ్రహ్మాజీ, పిడి మెప్మా ఇందిరా, సివిల్ సప్లై డీఎం హరికృష్ణ, డిఎఫ్ఓ రవి ప్రసాద్, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే





నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని రాపర్తి గ్రామ సర్పంచ్ శ్రావణ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ శ్రావణ్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ జడ్పీటీసీ రాఘవ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాంసింగ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సాయిబాబా గౌడ్, ఎంపీటీసీ గుండమ్మ అంజయ్య, కడ్పల్ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, పార్టీ గ్రామాధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు, రామకృష్ణారెడ్డి, పరమందం, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతానం కార్యక్రమంలో..

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నార్సని సుధాకర్ కుమార్తె వివాహం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన పోచమ్మ పండ గ కార్యక్రమంలో భూపా ల్‌రెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలిసి సన్మానించినట్లు టీపీసీసీ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా పదవి చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆయనను కలిసి సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భార్య, పిల్లలను చంపి.. గన్‌మెన్ సూసైడ్

- ఆర్థిక సమస్యలే కారణం కావొచ్చని అనుమానం
- ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి.. తాకతుకు మించి అప్పులు!
- పొలం అమ్మినా తీరని అప్పు.. మనస్తాపంతో అఘాయిత్యం?
- పాఠశాలకు వెళ్లిన పిల్లలను తీసుకొచ్చి మరీ హతమార్చిన వైనం



నవతెలంగాణ-చిన్నకోడూరు

ఆన్‌లైన్ గేమ్స్ మూలాన ఓ కుటుంబం మృత్యు ఒడికి చేరింది. కాలక్షేమానికి మొదలెట్టిన ఆట.. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా బెట్టింగ్ వరకు వెళ్లింది. వందలు, వేలు, లక్షల్లో అప్పులు అయ్యేలా చేసింది. పొలం అమ్మినా అప్పు తీరలేదు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఏఆర్ కానిస్టేబుల్.. తన భార్య ఆరేండ్ల లోపు ఉన్న కూతురు, కొడుకును తన సర్వీస్ రివాల్వర్‌తోనే కాల్చి చంపి.. ఆపై తానూ కాల్చుకుని మృతి చెందాడు. ఈ విషాద ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని రామునిపట్ల గ్రామంలో శుక్రవారం జరిగింది. రక్తపు మడుగులో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి గ్రామం మొత్తం శోక సంద్రమైంది.

చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మి, రాములు దంపతుల కుమారుడు ఆకుల నరేశ్ 2013లో ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఆయనకు సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన చైతన్యతో వివాహం జరుగగా కుమారుడు రేవంత్(6), కుమార్తె రిషిత(5) ఉన్నారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ వద్ద (పీఎస్ఓ/గన్‌మెన్) వ్యక్తిగత భద్రతా అధికారిగా నరేశ్ విధులు నిర్వహిస్తున్నారు.

ఆన్‌లైన్ గేమ్స్‌తో ఆర్థిక చిక్కులు..

కాలక్షేపానికి చిన్న మొత్తాలతో మొదలైన ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మి లాంటి ఆటలు నరేశ్‌ను అప్పుల ఊబిలోకి లాగాయి. తనకు వారసత్వంగా వచ్చిన 30 గుంటల భూమిని అమ్మినా.. అప్పు తీరలేదు. దానికి తోడు తోటి ఉద్యోగులు ఆర్థికంగా స్థిరపడటం, మరో వైపు బందువులలో చులక నభావంతో చూడటంతో ఒకింత తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో భార్య, పిల్లలను హతమార్చి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు.

విధుల్లో ఉన్న సమయంలోనే అఘాయిత్యం..

ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో అప్పులు పెరిగి కుటుంబంలో గొడవలకు దారితీసింది. ఇదే విషయమై తాజాగా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దాంతో ఆగ్రహానికి గురైన నరేశ్.. పాఠశాలకు వెళ్లి పిల్లలను ఇంటికి తీసుకువచ్చాడు. ఓ పక్క అప్పుల కుప్పలు.. మరోపక్క కుటుంబంలో గొడవ జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురై.. కుమారుడు రేవంత్(6)ను, కుమార్తె రిషిత(5)ను, భార్య చైతన్య(30)ను తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి హతమర్చాడు. ఆపై తానూ కూడా కాల్చుకుని మృతి చెందాడు. కాగా నరేశ్ శుక్రవారం డ్యూటీలో ఉండగానే ఈ ఘటనకు పాల్పడినట్టు సీపీ తెలిపారు.

గ్రామంలో తీవ్ర విషాదం

చిన్ననాటి నుంచి కుటుంబ సభ్యులతో, స్నేహితులు, గ్రామస్థులతో నరేశ్ కలుపుగోలుగా ఉండేవాడు. అంతేకాకుండా మంచి ఉద్యోగం, పేరు సంపాదించుకున్నాడు. అలాంటి వ్యక్తి ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడి.. కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్కూల్ డ్రెస్సులోనే ఉన్న పిల్లలు వారి తల్లిదండ్రులతోపాటు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి అందరినీ కలిచివేసింది.

అందని ద్రాక్షల ఆర్టీసీ బస్సులు

- లబ్ది పొందని పల్లె మహిళలు
- మండలంలో 13 గ్రామపంచాయతీలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, గ్రామీణ మహిళలు
- ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల వేడుకోలు



నవ తెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలో మొత్తం 13 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ ఏ ఒక్క గ్రామానికి కూడా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని గ్రామాలలోని ప్రజలు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వకుంట జనాభా దాదాపు 5000, వెంకటాపూర్ 2000, నార్లాపూర్ 4000, తిప్పనగుల్ల 2000, రజాక్ పల్లి 1500, బచ్చు రాజు పల్లి.2000, జడ్చెరువు తాండ1000, చల్మెడ 4000, నగరం 1000, నందగోకుల్ 1000, నస్కల్ 4000, రాంపూర్ 1200 జనాభా కలిగి ఉన్నాయి. గత పది సంవత్సరాల క్రితం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని రానురాను బస్సులను ప్రభుత్వం పూర్తిగా బంద్ చేసిందని విద్యార్థులు వాపోతున్నారు. బస్సు సౌకర్యం లేక విద్యను మధ్యలోనే ఆపేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ గ్రామీణ మహిళలు ఉచిత బస్సు సౌకర్యం పొందే అదృష్టానికి నోచుకోలేకపోతు న్నామంటూ మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామీణ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శనివారం | 16 డిసెంబర్ 2023 | www.navatelangana.com

కార్యదర్శులు పనుల్లో వేగం పెంచాలి



నవతెలంగాణ-జిన్నారం

కార్యదర్శులు తమ తమ పనుల్లో వేగం పెంచాలని జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) రాములు సూచించారు. మండల కేంద్రమైన జిన్నారంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సెక్రటరీలకు శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు ఇతరత్రా పనులపై దృష్టి సారించి పనుల్లో వేగాన్ని పెంచాలని సెక్రటరీలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే జనవరి మాసంలో ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ కార్యక్రమాలు ఉంటాయని ఈ నేపథ్యంలోనే వాటికి సంబంధించిన ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్, సెక్రటరీలు లక్ష్మీ కాంత్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీల బృందం పాల్గొన్నారు.

ఘనంగా జోనాథ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ క్రికెటర్ సంపత్ కుమారుడు జోనాథ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భవిత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బసవరాజ్, న్యాయ వాదులు శ్రీనివాస్ కన్నా, నతానియల్ , ప్రశాంత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టినరోజున విద్యార్థులకు ఉపయోగ పడేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పుట్టిన రోజున వేడకలంటూ లక్షలు ఖర్చు చేసే బదులు.. వారు చదువుకున్న పాఠశాలకు మంచి సౌకర్యాలు కల్పించడం గొప్ప విషయ మన్నారు. ఇలాంటి గొప్ప దృక్పతంతో జోనాథ్ పుట్టినరోజు వేడుకలు జరపడం మంచి పరిణామమ న్నారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్ ప్రశాంత్, అన్నపూర్ణ సంగమేశ్వర్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు వెంకట్రాములు, మనోహర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆల్ ఇండియా పెన్షనర్ డేను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సదాశివపేట

రేపు(ఆదివారం) నిర్వహించే ఆల్ ఇండియా పెన్షనర్ డే ను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి టీ.పండరి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు సంఘం భవనంలో బోడపల్లి శంకరప్ప ఆధ్వర్యంలో పెన్షనర్ల డేను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదిమంది పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. కాబట్టి సదాశివపేట పట్టణ మరియు మండలాల్లోని గ్రామాల రిటైర్డ్ పెన్షనర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



గీతంను సందర్శించిన శ్రీ ఆద్య విద్యార్థులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ మాతృశ్రీనగర్‌లోని శ్రీ ఆద్య జూనియర్ కళాశాలకు చెందిన 160 మంది 12వ తరగతి ఎంపీసీ విద్యార్థులు, వారి అధ్యాపకులతో కలిసి శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించారు. గీతం నిర్వహిస్తున్న పలు కోర్సుల వివరాలతో పాటు అందులో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాలు, అత్యాధునిక ల్యాబరేటరీలు, తరగతి గదులు, ప్రపంచ శ్రేణి గ్రంథా లయం, హాస్టళ్లు వంటి వాటిని విద్యార్థులు స్వయంగా పరిశీలించి, ఓ అవగాహనను ఏర్పరచుకున్నారు.శ్రీ ఆధ్యా విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యశాల, అనుభవపూర్వక అభ్యాసాలను గీతం కోర్ ఇంజ నీరింగ్ అధ్యాపకులు నిర్వహించారు. తమ అభిరుచికి తగ్గ ఉన్నత విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవడానికి ఈ మార్గదర్శనం వారికి ఎంతో ఉపకరించింది. కేవలం విద్యకే పరిమితం కాకుండా సహ, అదనపు పాఠ్యాంశాల ద్వారా సంపూర్ణ పరిణితి సాధించడం ఎలాగో వారు గ్రహించారు. నాణ్యమైన విద్య, పరిశోధన, కార్యనిర్వాహక శిక్షణలో పేరొందిన గీతం, తమ ప్రాంగణాన్ని సందర్శించిన విద్యార్థులకు మరుపురాని అనుభూతిని మిగిల్చింది. సామాజిక బాధ్యతలో భాగంగా, ఇంటర్మీడియెట్ విద్యార్థులు, వారి అధ్యాపకులకు కార్యశాలలు, అధ్యాపక వికాస కార్యక్రమాలను గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం నిర్వహిస్తోంది. వివిధ అంశాలపై వారి నై పుణ్యాలను, పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి ఉపకరించేలా వీటిని రూపొందించారు.



వార్డెన్ భాగ్యవతిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

బీసీ ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ భాగ్యవతి.. ఉడికీ ఉడకని అన్నం పెట్టడంతో విద్యార్థులు పాఠశాలల్లోనే కండు తిరిగి పడిపోతున్నారని.. కాబట్టి వెంటనే ఆ వార్డన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీష్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ బి ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ సక్రమంగా విధులకు రాకుండా.. నెలల తరబడి సెలవుల్లో ఉంటుందన్నారు. మెనూ ప్రకారం కాకుండా.. ఉదయం పసుపు నీళ్ళు, కారంతో కలిపి టిఫిన్ పెడుతున్నారని దాంతో విద్యార్థులు టిఫిన్ తినక స్కూల్లో కళ్ళు తిరిగి పడిపోతున్నారన్నారు. రాత్రిళ్ల కూడా ఉడికి ఉడకని అన్నం, రోజువారీగా కూరగాయలు పెట్టకుండా పప్పు లేకు ండా నీళ్ల చారుతో పెడుతున్నారన్నారు. దాంతో భోజనం తినలేక విద్యార్థులు రాత్రుళ్ల పస్తులు ఉండాల్సి వస్తోందన్నారు. రోజువారీగా గుడ్లు, అరటి పండ్లు ఇవ్వాల్సి నప్పటికీ.. గత నెల నుండి ఇప్పటివరకు ఒకేరోజు అరటిపండు ఇచ్చారన్నారు. భోజనం బాగాలేదని విద్యార్థులు అడిగితే.. వారిని హాస్టల్ నుంచి పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాగే తొమ్మిది నెల నుండి విద్యార్థులకు రావాల్సిన కాస్మొటిక్ చార్జీలు ఇవ్వలే దన్నారు. ఈ డబ్బులు ఎందుకు ఇవ్వట్లేదో వార్డెన్ సమాధానం చెప్పాలన్నారు. విద్యార్థులతోనే బాత్రూమ్స్ కడిగిస్తున్నారని.. అలాగే రూమ్స్ ఉడిపిస్తూ బయట గడ్డి తీపిస్తున్నారన్నారు. కాబట్టి అధికారులు స్పందించి.. హాస్టల్‌ను సందర్శించి వార్డెన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ. నాయకులు శీను, రజినీకాంత్, పున్నిక్ ఉన్నారు.

జేఎన్టీయూలో మౌలిక వసతులు కరువు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామ శివారులో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో మౌలిక వస్తువులు లేక.. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ నరసింహకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంత గొప్ప కళాశాలలో విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెట్టడం, ఆటస్థలంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిసమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాష్, తానాజీ, నిఖిల్ వెంకట్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టానికి లోబడి ఉంటేనే ఫ్రెండ్లీ పోలీసింగ్

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠినంగా వ్యవహరిస్తాం
- రౌడీ షీటర్‌లకు జిల్లా ఎస్పీ రూపేష్ కౌన్సిలింగ్



నవతెలంగాణ-సంగారెడ్డి

చట్టానికి లోబడి వున్నవారితో మాత్రమే ఫ్రెండ్లీగా ఉంటామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కటువుగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్‌లకు జిల్లా పోలీసు కళ్యాణ మండపంలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పుట్టుకతో ఎవరూ కూడా నేరస్తులు కారని, వారు పెరిగిన పరిసరాలు, పరి స్థితుల ప్రభావాల వలన సస్పెక్ట్, కేడిలు, రౌడీ షీటర్‌లుగా మారి ఉంటారన్నారు. కానీ వారి ప్రవవర్తన మంచిగా ఉం టే.. తిరిగి మామూలు వ్యక్తులుగా మారే అవకాశం మీ చేతు ల్లోనే ఉందన్నారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారని, చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీగా ఉంటామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కటువుగా వ్యవహరిస్తామన్నారు. జిల్లా ప్రజలెవరైనా సంఘ విద్రోహ చర్యలకు పాల్పడినా.. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. అలాంటి వ్యక్తులు ఎవరైన ఉన్నట్లయితే వారిపై హిస్టరీ షీట్‌లు ఓపెన్ చేస్తామన్నారు. రౌడీ షీటర్లతో ఒకొక్కరితో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారు అని, ఎక్కడ నివాసిస్తున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి గొడవలలో తల దూర్చకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్నట్లైతే వారిపై ఉన్న హిస్టరీ షీట్లను తొలిగి స్తామని.. అనవసర గొడవలకు పోయి ఇబ్బందులకు గురి కాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.పి.అశోక్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, జహీరాబాద్‌డీఎస్పీ రఘు, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, జిల్లా సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

'మహీంద్రా'లో నేడే ఎన్నికలు

సీఐటీయూ తరపున అధ్యక్ష కార్యదర్శి పదవులకు చుక్క రాములు, గణేష్ పోటీ..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతంలోనే అతిపెద్ద పరిశ్రమైన 'మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్‌లో నేడే(శనివారం) కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగు తాయి. సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవ్వగా.. నేడే ఫలితాలు కూడా వెల్లడవుతాయి.

ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ ట్రాక్టర్ ప్లాంట్‌లో 410 మంది పర్మినెంట్ కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 2021 సెప్టెంబర్ 4న జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ కేవీ విజయం సాధించి.. నేటి వరకు కొనసాగింది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సీఐటీయూ తరపున అధ్యక్ష పదవికి, డి.గణేష్‌లు ప్రధాన కార్యదర్శి పదవికి పోటీపడుతున్నారు. బీఎంఎస్ తరపున మల్లేశం అధ్యక్ష పదవికి, రాజు కార్యదర్శి పదవికీ పోటీలో ఉన్నారు. బీఆర్‌టీయూ తరపున రాంబాబు యాదవ్ అధ్యక్ష పదవికి, ప్రధాన కార్యదర్శికి సురేష్ బరిలో ఉన్నారు. కాగా పోటీ మాత్రం సీఐటీయూ, బీఆర్‌టీయూ మధ్యనే ఉంటుందని కంపెనీ కార్మికులు చెబుతున్నారు.

సీఐటీయూతో చారిత్రాత్మక వేతన ఒప్పందాలు..

మహేంద్ర అండ్ మహేంద్ర ఆటోమోటివ్ ప్రధాన పరిశ్రమలో తరచుగా విజయం సాధిస్తున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు.. ఆ పరిశ్రమలో కార్మికులకు కావాల్సిన సౌకర్యాలతో పాటు మెరుగైన వేతన ఒప్పందాన్ని చేసి జిల్లాలోనే చరిత్ర సృష్టించారు. అయితే ఇక్కడ మాత్రం.. అధికారంలో ఉన్న బీఆర్‌టీయూ.. యజమాన్యానికి తొత్తుగా మారి కార్మికులకు షోకాజ్ నోటీసులు ఇప్పించడంతో మనోధైర్యాన్ని కోల్పోయి విధులు నిర్వహిస్తున్నట్టు ఎంతోమంది కార్మికులు బహిరంగంగానే చెబుతున్నారు. కాబట్టి ప్రధాన పరిశ్రమలో ఉన్న సీఐటీయూనే ఇక్కడ కూడా గెలిపించుకొని తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్నారు. ఎన్నికల సమయం కొన్ని గంటల మిగిలి ఉన్నందున పరిశ్రమ వద్ద మూడు సంఘాల నాయకులు కూడా పోటాపోటీగా కటౌట్లను ఏర్పాటు చేశారు. తాము గెలిస్తే ఏమి చేస్తామో కార్మికులకు తెలియజేస్తున్నారు.



కేతకీని సందర్శించిన పీసీబీ సెక్రెటరీ

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం పార్వతీ సమేత శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, సెక్రటరీ క్రిష్ణ ఆదిత్య శ్రీరామ్ శెట్టి తమ సభ్యులతో కలిసి శుక్రవారం సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు రాజగోపురం వద్ద మంగళ వాయిద్యాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలోని స్వామి వారికి అభిషేకం కుంకుమార్చన మహా మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం అర్చకులు, ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారితోపాటు సిబ్బంది ఉన్నారు.

పటాన్‌చెరులో 'వాల్యూజోన్ హైపర్ మార్ట్' ప్రారంభం

బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారికి అతి సమీపంలోని పటాన్‌చెరులో 'వాల్యూ జోన్ హైపర్ మార్ట్'ను నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సంస్థకు బాలకృష్ణ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరి స్తున్నారు. ఈ మార్ట్‌లో గ్లోబల్ బ్రాండ్స్, ఇండియన్ ఫ్యాషన్ బ్రాండ్స్ మొదలుకుని గ్రాసరీస్ఫుట్వేర్, లగేజ్, ఫర్నిషింగ్స్, స్టేషనరీ, మొబైల్ యాక్ససరీస్, ఇంకా మరెన్నో 2 లక్షలకు పైగా వైవిధ్యభరిత ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అంతేకా కుండా ఏడాది పొడుగునా ఇవి 70శాతం ఆఫ్-డీల్స్‌కి వినియోగదారులకు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఇ ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. వాల్యూ జోన్ హైపర్ మార్ట్ రీటైల్ వాణిజ్యవ్యవస్థలోనే ఒక వినూత్న విప్లవమన్నారు. హైదరాబాద్ నగరానికే గర్వకారణంగా నిలుస్తుందన్నారు. మొట్టమొదటి అతిపెద్ద ఔట్ లెట్ మాల్ 'వాల్యూ జోన్ హైపర్ మార్ట్' కావటం ఆనంద దాయకమని, భవిష్యత్తులో గొప్ప బెంచ్ మార్క్ కాగలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. సంస్థ డైరెక్టర్లు సురేశ్ సీర్ల, పివి ఎస్ అభినవ్,టి రాకేష్,టి కేశవ్ గుప్తా మాట్లాడుతూ.. రీటైల్ వ్యవస్థ చరిత్రలో వాల్యూ జోన్ సరికొత్త అధ్యాయమన్నారు. వినూత్నమైన షాపింగ్ అనుభవాన్ని పొందగోరే వినియోగదారులకు ఇది ఆకర్షణీయ కేంద్ర బిందువు అవుతుందన్నారు. వినియోగదారుల వైవిధ్యభరితమైన అభిరుచులను, అవసరాలను దృష్టిలో ఉంచు కుని తమవాల్యూ జోన్ విస్తృత శ్రేణికి చెందిన సాటిలేని ఉత్పత్తులను అన్ని వర్గాల, తరాల వినియోగదా రులకూ అందు బాటులో ఉంచుతోందన్నారు. షాపింగ్‌ను ఓ అందమైన అనుభూతిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా వినియోగదారుల అవసరాలకు మొట్టమొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామన్నారు. సువిశాలమైన స్థలంలో రూపొందించిన ఇంటీరియర్స్ తమ వాల్యూ జోన్ తాలూకు ప్రత్యేక ఆకర్షణ అని.. ఇక్కడ ప్రతీ వస్తువూ అందంగా, ఆకట్టుకునేలా వినియోగదారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనుగోలు చేసేలా ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వినియోగదారులతోపాటు బాలయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


గవర్నర్ ప్రసంగం అభ్యంతరకరం



నవతెలంగాణ-జోగిపేట

అసెంబ్లీలో గవర్నర్.. కాంగ్రెస్ పార్టీ కరపత్రం చదివారని.. ఇది తీవ్ర అభ్యంతకరమని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధినే జరగలేదన్నట్టుగా గవర్నర్ మాట్లాడటం సరికాదన్నారు. గవర్నర్ వ్యవస్థను తమిళిసై అపహా స్యం చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగా వ్యవహరించారన్నారు. గవర్నర్ గవర్నర్ హెూదాలో ఉండి.. గత ప్రభుత్వ పనితీరును బాధ్య తాయుతంగా విభేదిస్తూనే.. ఈ ప్రభుత్వం చేయాల్సిన పనులను సూచించాల్సింది పోయి.. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా మాట్లాడినట్లే భావించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో గత ప్రభుత్వం చేసిన పనులను.. ప్రగతిని దేశమే కాదు.. ప్రపంచంలోని పలు సంస్థలు ప్రశంసిస్తూ అవార్డులు ఇచ్చిన విషయం మరిచి పోయారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయంలో అసలు అభివృధే జరగలేదన్నట్లు.. హైదరాబాద్‌లో కొత్తగా మార్పులు ఏమి కనపడటం లేదు అన్నట్టు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. ప్రతి రోజు హైదరాబాద్‌లో తిరిగే గవర్నర్ అక్కడ జరిగిన అభివృద్ధి కంటికి కనిపించలేదా అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మీకు కనపడక పోతే తమ అందోల్ నియోజకవర్గానికి వస్తే చూపిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని, ఇవాళ గవర్నర్ ప్రసంగం తో ఆ విషయం మరోసారి రుజువయిందన్నారు.

మద్యం బాబులకు అడ్డాగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల.. మందు బాబు లకు అడ్డాగా మారింది. రాత్రి సమ యాల్లో కళాశాల మైదానంలోనే కొందరు మద్యం సేవించి.. సీసాలు కూడా అక్కడే పడేస్తున్నారు. దాంతో ఉదయాన్నే కళాశాలకు వచ్చే విద్యార్థులు వాటిని చూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు.

ప్రతిభను ప్రోత్సహించేందుకే 'పిల్లల పండుగ'

శ్రామిక్ విజ్ఞాన్ కేంద్రంలో రేపటి నుంచే ప్రారంభం..



నవతెలంగాణ-జహీరాబాద్

పిల్లలు దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించి.. పెంపొందించడానికే జహీరాబాద్ పిల్లల పండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. స్థానిక శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగానే జహీరాబాద్ శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో రేపు(ఆదివారం) 'జహీరాబాద్ పిల్లల పండుగ' నిర్వహించ నున్నట్టు చెప్పారు. నేటి విద్యా వ్యవస్థలో ప్రబలి పోయిన మూస పద్ధతికి భిన్నంగా.. పిల్లలలో ఉండే సహజ సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించి పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ఒక వేదికగా జహీరాబాద్ పిల్లల పండుగ జరుపుతున్నామన్నారు. ప్రకృతిలో గడిపేందుకు, ఊహాశక్తి విలసిల్లేందుకు, శారీరక మానసిక ధారుఢ్యం వృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. జహీరాబాద్ ప్రాంత విద్యారంగంలో ఇటువంటి సాంప్రదాయం బలంగా వేళ్లూనుకునేందుకు ఈ పండుగల ద్వారా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కృషి చేస్తున్నదన్నారు. రేపు ఆదర్శ విద్యాలయలో జరిగే ఈ కార్యక్రమానికి 76 స్కూల్స్ నుంచి 2464 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ పండుగలో విద్యార్థులకు చిత్రలేఖనం, కథారచన, కథచెప్పడం, మట్టితో బొమ్మలు, ప్రకృతి చిత్రీకరణ, రైమ్స్, ఏకపాత్రాభినయం, ఫాన్సీ డ్రెస్, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, చెత్తతో ఆర్టికల్స్ తయారీ, స్పెల్-బి, జానపద గేయాలు, సంగీతం, ఉపన్యాసం వంటి కార్యక్రమాలు ఉంటాయని.. సబ్-జూనియర్స్ (5వ తరగతి లోపు), జూనియ ర్స్(6,7తరగతులు), సీనియర్స్(8,9,10 తరగతులు) కేటగిరీల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఉదయం 9 గంటలకు మొదలయ్యే ఈ పండుగ సాయంత్రం 5గంటలకు ముగుస్తుందన్నారు. పాల్గొన్న వారందరికీ పార్టిసిపెంట్ సర్టిఫికెట్ , ప్రతీ ఈవెంట్‌లో మొదటి 5స్థానాల్లో నిల్చిన ఐదుగురికి అప్రిషియే షన్ సర్టిఫికెట్స్‌తో పాటు మెమొంటోలు కూడా ఇస్తారన్నారు. అనేకమంది రచయితలు, రచయిత్రులు, కార్టూనిస్టులు, ఆయా రంగాలలో నిపుణులు ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా హాజరవుతున్నారన్నారు. ప్రముఖ విద్యావేత్త వాడ్రేవు చినవీరభద్రుడు, బాలల రచయిత వి.ఆర్.శర్మ, సాక్షి దినపత్రిక చీఫ్ కార్టూనిస్ట్ అన్వర్, రచయిత్రి అమరవాది నీరజ, హైదరాబాద్ కు చెందిన పలు విద్యా వేత్తలు పాల్గొంటారని చెప్పారు. రెండున్నరవేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనే ఈ సాంస్కృతిక పండుగను ప్రజలందరూ తిలకించి పిల్లలను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, కార్యదర్శి డా.కె.శివబాబు, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు అశోక్ సిరిసి, రామచంద్రయ్య టీచర్, నర్సింలు, శ్వేత, శ్రీనివాస్, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తాం

పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద సమ్మె



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామీణ సడక్ సేవకులకు సివిల్ సర్వీస్ హెూదా కల్పించాలని చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద వెల్దుర్తి మండల పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీ రూ.5 లక్షలతో పాటు గ్రాండ్ డ్యూటీ రూ.5 లక్షల వరకు పెంచాలని కోరారు. ఉద్యోగుల కుటుంబాలకు మెడికల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని ఆరోగ్య బీమా వైద్య సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సెక్రెటరీ ఆంజనేయులు వైస్ సెక్రెటరీ మహమ్మద్ మజార్ ట్రెజరీ రఘు రాములు అశోక్ ఆంజనేయులు వెంకటేష్ శ్రీశైలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

వన దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గ మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఏడుపాయల ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు, సునీత లక్ష్మారెడ్డి అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కొల్చారం మండలం ఎంపీపీ , మండల సర్పంచులు, ఆలయ చైర్మన్ సాతేల్లి బాలా గౌడ్, మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి ధర్మకర్తలు మనోహర్, మోహన్ రావు, యాదవ్ గౌడ్, బాగా రెడ్డి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్రీనివాస శర్మలు ఉన్నారు.

ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రమాదవశాత్తు డాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. హవేలిఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన లింగం (32) మృతి చెందాడు. ఈ క్రమంలో లింగం అనే యువకుడు గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడితో కలిసి ట్రాక్టర్‌పై పొలానికి వెళ్లారు. అనంతసాగర్ శివారు వైపు వెళ్లే క్రమంలో గుంతలను తప్పించే క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి వాగులో బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ లింగంపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన గ్రామస్థులు జేసీబీ సాయంతో వారిని బయటకు తీయగా లింగం మృతి చెందగా, ప్రశాంత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రశాంత్‌ను 108లో మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య చిట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

బీజేపీ మండల అధ్యక్షులు కోణం విట్టల్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపి ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేయాలని పెద్ద శంకరంపేట మండలం బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్ విజ్ఞప్తి చేశారు. బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్‌లో కొనసాగుతున్న మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలుపుతూ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధంగా తీసుకొచ్చిన 317 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ స్వగృహంలో గణపతి పూజ హెూమం

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో శుక్రవారం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ స్వగృహంలో గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ శ్వేత సత్యనారాయణ స్వామి వ్రతం, గణపతి హెూమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి హెూమం చేశామన్నారు. మండలంలో ప్రతి ఒక్కరు దైవభక్తి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు

కబడ్డీలో సత్తా చాటిన మెదక్ జిల్లా జట్లు



నవతెలంగాణ-మెదక్

ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ క్రీడల్లో మెదక్ జిల్లా బాలబాలికల జట్టు సత్తా చాటింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ క్రీడోత్సవాలలో బాలికల జట్టు అండర్ 14, అండర్ 17 విభాగాలలో ప్రథమ స్థానం సాధించగా, అండర్ 14 అండర్ 17 విభాగంలో బాలుర జట్లు ద్వితీయ స్థానం సాధించినట్లు మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్, యస్జిఎఫ్ మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనే ఉమ్మడి మెదక్ జిల్లా జట్టులో బాలికల విభాగంలో అండర్ 14 లో 5 గురు విద్యార్థులు, అండర్ 17లో 5 గురు విద్యార్థులు, బాలుర విభాగంలో అండర్ 14లో నలుగురు విద్యార్థులు, అండర్ 17లో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సత్తా చాటిన క్రీడాకారులకు సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లు చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు. విజయం సాధించిన జట్లకు కోచ్‌లుగా, మేనేజర్లుగా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, చంద్రమోహన్, శ్రీధర్ రెడ్డి, రవి, రమేష్, కిరణ్, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

బీమా రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు

ఎల్ఐసి మేనేజర్ నాగురి ప్రేమ



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కెరీర్ అపర్చునిటిస్ ఇన్ ఇన్సూరెన్స్ సెక్టార్ అనే అంశంపై నిర్వహించిన కార్యమానికి ఎల్ఐసి సీనియర్ మేనేజర్ నాగురి ప్రేమ హాజరై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అపారమైన అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వాటిని అందిపుచ్చుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. తను కూడా ఈ సంస్థలో చిన్న ఉద్యోగంతో జీవితాన్ని ప్రారంభించి ప్రస్తుత స్థితికి చేరుకున్నానని మీరు కూడా ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ మాట్లాడుతూ భీమా దాని అనుబంధ రంగాల్లో ఉన్న ఉపాధి అవాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. వాణిజ్య శస్త్ర విభాగ నిపుణులు శరత్ రెడ్డి మాట్లాడుతూ యల్ ఐసిఆఫ్ ఇండియా మెదక్ వాణిజ్య శస్త్ర విభాగం సంయుక్తంగా విద్యార్థులకు భీమా రంగంలో ఉపాధి అవకాశాలు అనే అంశము పై సర్టిఫికెట్ కోర్స్‌ను ఈ విద్యా సంత్సరం నుంచే ప్రారంభిస్తున్నామని అన్నారు. అనంతరం సర్టిఫికెట్ కోర్స్ బ్రోచర్‌ను, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పూర్ణ చందర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టిఎస్‌కేసి సమన్వయకర్త ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుధాకర్, శరత్ రెడ్డి డాక్టర్ చంద్రశేఖర్, హరిత, ఉగ్గి అంజయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామార్శ

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలంలోని బండ నర్సంపల్లి గ్రామానికి చెందిన బైండ్ల భూపతి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ విచారాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మనోధైర్యాన్ని కోల్పోవద్దన్నారు.

కార్యదర్శి తప్పు చేస్తే సర్పంచ్ బాధ్యుడా

- రాజకీయ దురుద్దేశంతోనే తనపై ఆరోపణలు
- గోల్ మాల్ చేశారనడం అబద్ధం
- రాజకీయ లబ్ధి కోసం గ్రామాన్నిరచ్చకిడుస్తున్నారు

నవతెలంగాణ -పాపన్నపేట

గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి కోసం పనులు చేసిన చెల్లింపుల కోసం ఉపసర్పంచ్ సంతకం కోసం డబ్బులు డిమాండ్ చేసి లక్ష రూపాయల చెక్కు తీసుకున్న ఉపసర్పంచ్ అంజలి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ జగన్నాథం వెల్లడించారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి పంచాయతీ నిధుల గోల్‌మాల్ అని ఉపసర్పంచ్ అంజలి చేసిన ఆరోపణపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను రాజకీయంగా అబాసు పాలు చేయలన్న దురుద్దేశంతోనే లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధులు దుర్వినియోగం చేశారని అంటున్న ఉపసర్పంచ్ అంజలి, భర్త సత్యనారాయణలు పనులు చేపట్టకుండా సొమ్ముల చెల్లింపులు చేసుకున్నట్లు ఆధారాలు చూపెట్టలన్నారు. గతంలో ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సంవత్సరం పాటు గ్రామాభివృద్ధికి సహకరించి అనంతరం గ్రామంలో చేపట్టిన పనుల చెల్లింపుల కోసం చెక్‌పై సంతకం పెట్టేందుకు ఉపసర్పంచ్ డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. అంతే కాకుండా పనుల చెల్లింపులపై సంతకం పెట్టాలంటే తనకు డబ్బులు 10 శాతం పర్సంటేజి ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తన స్వంత వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ నుంచి లక్ష రూపాయల చెక్ ఇచ్చానని వెల్లడించారు. ఇలా గ్రామాభివృద్ధి కోసం పనులు చేపట్టకుండా అడ్డు అదుపు లేకుండా, పంచాయతీ సమావేశాలలో పాల్గొనకుండా వ్యవహరించడం మూలంగా జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో విచారణ చేసిన జిల్లా సంబంధిత అధికారులు ఉపసర్పంచ్‌ను సస్పెండ్ చేయడంతో పంచాయితీ వార్డు సభ్యులు సమావేశం నిర్వహించి నూతనంగా వార్డు సభ్యులైన సోమశేఖర్‌ను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో చేసిన ప్రతి పనిని సంబంధిత అధికారులు పరిశీలించి మెజర్మెంట్ బుక్‌లో నమోదు చేసి జిల్లా అధికారుల చెక్ మేజర్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపులు జరిగాయన్నారు. రూ.3.98లక్షల నిధుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ తదితర పనుల చెల్లింపుల కోసం ఎంబీ నం.538 ద్వారా జరిగిందని. తొలగించిన ఉపసర్పంచ్‌ను జిల్లా పంచాయతీ అధికారులు మళ్ళీ ఉపసర్పంచ్‌గా ఇచ్చినప్పుడు గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం వస్తె బాధ్యతలు స్వీకరించాలని పలు మార్లు కార్యదర్శి ఇంటికి వెళ్ళిన పట్టింపు లేకుండా సమాధానాలు ఇచ్చారని కార్యదర్శి తెలియజేశారన్నారు. ఉపసర్పంచ్‌గా ఉత్తర్వులు తీసుకున్న వెంటనే కార్యదర్శి డిజిటల్ సంతకం మార్చాల్సి ఉన్న అయన మార్చక పోవడం సర్పంచిగా తమ తప్పా అని ప్రశ్నించారు. అధికారులు చేసే పనులలో సర్పంచులు కల్పించుకోవడం సబబు కాదని తాము గ్రామంలో వార్డులలో చేపట్టిన పనులకు సంబందించిన బిల్లుల చెల్లిపుల కోసం ఎవరి సంతకాన్ని ఫోర్జరీ చేయలేదన్నారు. పనులు చేసిన ప్రతి పనిని సంబంధిత అధికారులు పరిశీలించి ఎంంబిలు చేసి చెక్ మేజర్ చేసిన తరువాతే నిధుల చెల్లింపులు చేశామన్నారు.



రూ.2.50 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేశా

తాను గ్రామ సర్పంచిగా ఎన్నికైన అనంతరం గ్రామాభివృద్ధి కోసం రూ.2.50 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించి జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చి దిద్ది కలెక్టర్ ద్వారా ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డును అందుకున్నామని గుర్తుచేశారు. గత సర్పంచుల కాలంలో గ్రామం ఏ విధంగా ఉండేదో విమర్శకులు తెలుసుకోవాలన్నారు. అబద్దాలతో అభాండాలు వేస్తే ప్రజలు నమ్మరని గత ప్రభుత్వం, శాసనసభ సభ్యురాలు సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. గత మూడు నెలలుగా పంచాయతీలకు నిధులు లేక సర్పంచులు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న గ్రామంలో చెత్త పోగు చేసుకునే వాహనానికి డీజిల్, పారిశుధ్య కార్మికుల వేతనాలు తదితర చెల్లింపులు చేస్తూ గ్రామాన్ని చక్కదిద్దుకొంటున్నామన్నారు. సర్పంచులు అప్పులు చేసి మరీ చెల్లింపులు చేస్తున్నారని వెల్లడించారు. గ్రామంలో చేపట్టిన పనుల బిల్లులు ఇంకా రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల వరకు తనకే ప్రభుత్వం ద్వారా రావాల్సి ఉందని, డబ్బులు విమర్శకులు ఇప్పిస్తే చాలన్నారు.

మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం

- అవిశ్వాస తీర్మాన కాపీని అదనపు కలెక్టర్‌కు అందజేసిన 9 మంది కౌన్సిలర్లు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన కాపీని శుక్రవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయి. అయితే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున తొమ్మిది మంది కౌన్సిలర్లు గెలుపొందగా బీజేపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరూ గెలుపొందారు . స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు బీఆర్ఎస్ పార్టీలో అప్పట్లో చేరారు అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల సంఖ్య 11కు చేరింది దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి మురళీధర్ యాదవ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కాగా గత రెండు సంవత్సరాల క్రితం మురళీధర్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మరో ఇద్దరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను తీసుకొని బీజేపీలో చేరారు. అయితే ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి చెందిన కౌన్సిలర్ సునీత బాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్‌లు ఉండగా బీజేపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు ఉన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన కాపీని అందజేశారు. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో నర్సాపూర్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ అవిశ్వాస తీర్మా నంలో ఎవరు నెగ్గుతారనేది త్వరలో వేచి చూడాలి. అవిశ్వాస తీర్మాన కాపీని అందజేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, సునీత బాల్ రెడ్డి, లక్ష్మీ నాగేష్, ఇస్రాత్ సిద్ధికి, గొల్ల రుక్కమ్మ, పంబల్ల లలిత బిక్షపతి, సరిత ఆంజనేయులు, రామచందర్‌లు ఉన్నారు.

బాధితులకు కోటి రూపాయల నష్టపరిహారం



నవతెలంగాణ-మెదక్ టౌన్

లోక్ అదాలత్‌లో బాధితులకు జనరల్ ఇన్సురెన్స్ వారు అక్షరాల ఒక కోటి రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించారు. జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికిల్ ఆక్సిడెంట్ కేసులో అక్షరాల ఒక కోటి రూపాయలను జనరల్ ఇన్సూరెన్స్ వారు బాధితులకు నష్ట పరిహారం చెల్లించారు. ఇరు పక్షాల వారిని రాజీ కుదిర్చి బాధితులకు నష్ట పరిహారాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ లక్ష్మి శారద చేతుల మీదుగా అందజేశారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్‌కి బెంచ్ మెంబెర్‌గా బాలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చోలా మండలం ఇన్సూరెన్స్ జోనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇన్సూరెన్స్ అడ్వకేట్ శ్రీనివాస్ బాధితుల తరపున అడ్వకేట్‌లు సుభాష్ చందర్, సంతోష్ రెడ్డి, దత్తు, కిరణ్ రాజ్ పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల వారు అధిక మొత్తంలో పాల్గొని తమ తమ కేసులను రాజీ మార్గంలో కుదుర్చుకోవాలని లక్ష్మి శారద సూచించారు.

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

నవ తెలంగాణ నర్సాపూర్



అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం శివంపేట మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులుకల్లూరి హరికృష్ణ అధ్యక్షతన శివంపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికను సభ ముందుకు తీసుకొచ్చారు. ప్రతి శాఖ పనితీరు స్థితిగతులను ఎంపీపీ కల్లూరు హరికృష్ణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకున్న సమస్యల పట్ల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు ముఖ్యంగా విద్యుత్ అధికారి పనితీరును మార్చుకొని మండలంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఎంపీపీ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం ప్రజల నమ్మకాన్ని నిలబెడుదామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, పిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , తహసిల్దార్ శ్రీనివాసచారి, ఎంపీడీవో భారతి, ఎంపీటీసీలు నరసింహరెడ్డి , దశరథ్, గోవింద్ నాయక్, కోఆప్షన్ సభ్యులు లాయక్, మండలసర్పంచ్ల పోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, పాత్రల శ్రీనివాస్ గౌడ్, గైనబాటి శ్రీనివాస్ గౌడ్, శ్యామల వెంకటేష్, సోమ అశోక్, చంద్రకళ శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి, బోళ్ల భారతి బిక్షపతి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్



దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ద్యాన్ చంద్ చౌరస్తా నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కాని సంకల్పానికి కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా పట్టుదలతో ఉండాలన్నారు. దివ్యాంగులకు ఏ సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని తెలిపారు. దివ్యాంగులు ఎందులోనూ తక్కువగా ఉండకూడదని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మానసిక వికలాంగులకు, శారీరక వికలాంగులకు చెవిటి, మూగ, అంధత్వం గలవారికి ఈ నెల 13న నిర్వహించిన క్రీడాపోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఒ బ్రహ్మాజీ, ఎసిడిపిఒ వెంకటరమణమ్మ, ఇఒ పద్మలత, దివ్యాంగుల సంఘం జిల్లా నాయకులు, గ్రామాల దివ్యాంగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నస్కల్‌లో పల్లె ప్రగతి పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-నిజాంపేట

మండలపరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం నిజాంపేట ఎంపిడివో జగదీశ్వర్ చారి, ఎంపీఓ రాజేందర్‌లు పల్లె ప్రగతి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలోని హరితహారం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్, సిగ్రిగేషన్ షేడ్‌లను పరిశీలించారు . ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన పథకాలను గ్రామ సర్పంచి కవిత రాజ్ తూచా తప్పకుండా పనులు చేయించడంలో ముందంజలో ఉన్నారన్నారు. మండలంలో ఎక్కడా లేనివిధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశరన్నారు. గ్రామస్తులు అందరూ ఉదయం లేవగానే వ్యాయామం చేయడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామస్తులే కాకుండా చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు అతి దగ్గరలోనే ఉన్నందున అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణం కూడా మండలంలో ఎక్కడా లేనివిధంగా అన్ని సౌకర్యాలతో సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఉన్నందున ఆటలు ఆడిన వారు సేదా తీసుకోవడానికి పల్లె ప్రకృతి వనం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగ కవితరాజు, పంచాయతీ కార్యదర్శి సబితా, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలోని సమస్యలు పరిష్కరిస్తాం

నవతెలంగాణ -వెల్దుర్తి



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. డాక్టర్ సౌజన్య, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌లతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మంజూరైన నిధులతో ఆసుపత్రికి మరమ్మతులు చేయించుకున్నప్పటికీ, పేషెంట్లకు సరిపోను వాటర్, ఫ్యాన్లు లేకపోవడంతో సమస్యలు ఉన్నాయన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించుకోవడానికి కృషి చేస్తానన్నారు. క్యాజువల్ లేబర్ సమయపాలన పాటించకపోవడంతో మెమో జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, తలారి మల్లేశం, మహేష్, కిష్టయ్య తోపాటు పలువురు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-వర్గల్

టీపీటీఎఫ్ వర్గల్ మండల శాఖ ఆధ్వర్యంలో వర్గల్ మండలంలోని పలు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం చేపటారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. నూతన విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యా యులకు పాఠాలు బోధించే క్రమంలో తీవ్ర భారంగా మారిన తొలి మెట్టు, ఉన్నతి కార్యక్రమాలు రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పర్వతం నర్సయ్య పిల్లి రాములు, నాయకులు కృష్ణ, నర్సింగ రావు, హరి బాబు, తాళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ కృషి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మైనార్టీల సంక్షేమానికి గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని పదో వార్డు కౌన్సిలర్ రహీముద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అద్దంలో మైనార్టీలకు ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసిందని ఆయన అన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఐక్యంగా ఉండి అభివృద్ధి చేస్తుందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలందరికి చేరినట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా మైనార్టీలకు కేసీఆర్ పెద్దపీట వేసినట్లు ఆయన గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మైనార్టీలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి సాధించినట్లు ఆయన గుర్తు చేశారు. వార్డు అభివృద్ధికి మరిన్ని నిధులు అవసరం ఉన్నాయని కొత్త ప్రభుత్వం కూడా సహకరించాలని ఆయన కోరారు.

రబీ సీజన్లో 3.85 లక్షల ఎకరాల్లో పంట సాగు

- రబీ సాగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-గజ్వేల్

జిల్లాలో రబీ సాగు ప్రణాళికను అధికారులు సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ విద్యుత్ అధికారులు అప్రమత్తమవుతున్నారు. ఈ ఏటా దాదాపు 3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అత్యధికంగా 3.60 లక్షల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశాలు ఉండటంతో విద్యుత్తు సరఫరాపై ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. వరి సాగు పూర్తిగా బోరు బావులపై ఆధారపడి సాగవుతుండటంతో విద్యుత్తు డిమాండు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలో సుమారుగా 1.60 లక్షల బోర్లు వినియోగిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవి కాలంలో వరిసాగుకు నీరందించాల్సి వస్తుండటంతో జిల్లా వ్యాప్తంగా రోజుకు కనీసం 3 మిలియన్ల నుంచి 4 మిలియన్ యూనిట్ల విద్యుత్ వ్యవసాయానికి అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఇప్పటి నుంచే అప్రమత్తంగా వ్యవహరిస్తుంది. వ్యవసాయానికి విద్యుత్ అవసరం కానున్న నేపథ్యంలో విద్యుత్తు శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. లో ఓల్టేజి లేకుండా ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. గజ్వేల్లో ప్రభుత్వం రాక్ పాయింట్ ఏర్పాటు చేయడంలో రైతులు ఎరువుల కష్టాలు తీరాయి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రబీ సీజన్‌కు ముందే ప్రభుత్వం జిల్లాకు సరిపడా ఎరువులు సిద్ధం చేస్తుంది. గజ్వేల్లో ప్రభుత్వం రాక్ పాయింట్ ఏర్పాటు చేయటం ద్వారా సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల రైతులకు ప్రయోజనం కలుగుతుంది. మనోహరాబాద్ నుంచి సిద్దిపేట రైలు మార్గంతో ఇతర ప్రాంతాలకు అందుబాటులోకి వస్తున్నాయి. 2022 జూన్ 27న అప్పటి మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. గజ్వేల్లో రాక్ పాయింట్ అందుబాటులోకి రాకముందు హైదరాబాద్ సనత్ నగర్ నుంచి రాక్ పాయింట్ నుంచి జిల్లాలకు ఎరువులు సరఫరా అయ్యేవి. ట్రాఫిక్ ఆంక్షల కారణంగా లారీలకు రాత్రిపూట మాత్రమే రవాణా సాగించే వీలు ఉండటంతో జిల్లాల అవసరాలకు తగ్గట్టు ఎరువులు సకాలంలో సరఫరా వచ్చేవి కావు. దీంతో రైతులు ఎరువుల కోసం బారులు తీరడం, దీనిని అదునుగా తీసుకుని డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకోవటం నిత్యకృత్యంగా ఉండేది. గజ్వేల్ మీదుగా సిద్దిపేట వరకు రైలు మార్గం అందు బాటులోకి వచ్చిన తరుణంలో ప్రభుత్వం గజ్వేల్లో రాక్ పాయింట్ ఏర్పాటు చేయటం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు త్వరగా ఎరువులు అందుతున్నాయి.

పంటల సాగు వివరాలు

ఇందులో బాగానే వరి 3.60 లక్షల ఎకరాలు , మొక్కజొన్న 15.000 ఎకరాలు, స్వీట్ కార్న 800 ఎకరాలు, శనిగ 2000 ఎకరాలు, వేరుశనగ 1000 ఎకరాలు, పొద్దు తిరుగుడు 7000 ఎకరాలు సాగు చేయనున్నారు.

ఎరువుల అంచనా వేసిన అధికారులు

యూరియా 23,089 సంచులు, డిఏపి 10,982 సంచులు, కాంప్లెక్స్ 18,571 సంచులు, ఎంఓపి 9,464 సంచులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ ప్రకారం రైతులకు ఎరువులను అంజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.





శాసన సభాపతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ తొలి దళిత నేత స్పీకర్ పదవికి ఎంపిక కావడం సంతోషకరమని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 3వ శాసన సభ స్పీకర్‌గా ఏకగ్రీవగంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి దళిత నేత స్పీకర్ పదవికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీకి చేసిన సేవలకనుగుంగా ఆయనకు అరుదైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. మంత్రిగా ఆయన చేసిన సేవలు మరవలేనివని మృదుస్వభావం గల తన రాజకీయ అనుభవంతో సభను సజావుగా నడిపేందుకు కృషి చేయాలన్నారు. ప్రజాప్రభుత్వానికి కావలిసిన చట్టాలను రూపొందించడంలో ప్రముఖ భూమికని పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సుధీర్ రెడ్డి, తొగుట సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేస్తున్నానన్నారు. వార్డులో సీసీ రోడ్లు కొంత భాగం పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కేసీఆర్ కృషితో వార్డు అభివృద్ధి జరిగిందని ఆమె గుర్తు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఆమె తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక నిధులను మంజూరు చేసిందన్నారు. వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కృషి చేస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి గత ప్రభుత్వం మంచి కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న గుమ్మి లోకేష్ తండ్రి యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 6వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. సంతోష్ రెడ్డి, పూర్వ ప్రధానోపాధ్యాయులు డి.జ్యోతి ఉపాధ్యాయులు ఎం.రామ కిషన్, నవిత, బి.నర్సింహులు, సత్యనారాయణ, దేశిని శ్రీనివాస్, పి.బాలకృష్ణ, ఎ.శారద, కొడిపల్లి ప్రశాంత్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగలేవు


బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ మాజీ మంత్రి ఈటల రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగకుండా చేశారని బీజేపీ రాష్ట్ర చేరికలు కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్, రూరల్ మండల్ గజ్వేల్ బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే విజయం తనదే అయి ఉండేదని ఆయన అన్నారు. అధికార బలాన్ని ఉపయోగించి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. పోలీస్ కానిస్టేబుల్ నుంచి ఉన్నత అధికారుల వరకు అన్ని శాఖల అధికారులతో కేసీఆర్ పని చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. 2014 ముందు జరిగిన ఎన్నికల్లో ఎక్కడ కూడా డబ్బులు మద్యం ఉపయోగించలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 2014 తర్వాతే కేసీఆర్ ప్రజలను అన్ని విధాల మభ్యపెట్టడం ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రజలతోపాటు గజ్వేల్ ప్రజలను కూడా మభ్య పెట్టారన్నారు. డబ్బు, మద్యంను పంచడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు తనను నమ్మి రంగంలోకి దిగి పని చేశారని వారి రుణాన్ని తీర్చుకుంటానన్నారు. ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేయించి తనను ఓడించారన్నారు. తాను ఓటమి లేని నాయకుడనని ఆయన ఆవేదన చెందారు. తెల్లవారుజామున వాకిలి ఊడ్చేపటప్పుడు కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంపిణీ చేసి ఓట్లు వేయించుకున్నారన్నారు. అందుకే తాను గజ్వేల్‌లో ఓటమి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. సర్పంచులను, ఎంపీటీసీలను, మున్సిపల్ చైర్మన్‌లను మాజీ చైర్మన్‌లను బీఆర్ఎస్ ముఖ్య నేతలు బెదిరింపులకు గురి చేశారన్నారు. దేశ సమగ్రతకు, దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ పని చేస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి కార్యకర్త ఒక పార్లమెంటు సభ్యుడిగా భావించి పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు జస్వంత్ రెడ్డి, సింగం సత్తయ్య, మల్లం రాజు, సురేష్ గౌడ్, గురువారెడ్డి, ఆకుల రాజయ్య, నందా గౌడ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నల్లమల్ల శ్రీనివాస్, ఇక్బాల్, ఉప్పల మధు, రామ్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్, మనోహర్ యాదవ్, బండారు మహేష్, సురేష్, అనూఎఫ్, మైపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, అరవింద్, వెంకట్ గౌడ్, రమణ, అడ్వకేట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కూక్ మండలాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట గ్రామస్థులు నీల నర్సింలు, నీల కిష్టయ్య, నీల కనకయ్య, మహేష్ తదితరులున్నారు.

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం షాపులు

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం దుకానాలు వెలుస్తున్నాయని, అయినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీపీ సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సాయిలు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా కల్లు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నప్పటికి ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. విచ్చలవిడిగా కల్లులో మత్తు పదార్థాలు వేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎంపీపీ సాయిలు సూచించారు. అంకితభావంతో అధికారులు పనిచేసి ప్రజలకు మేలు చేసే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కాలువల ద్వారా చెరువులను నింపే క్రమంలో అనుసంధాన కాల్వ నిర్మాణ పనులు చేయడంలో టెండర్ పూర్తి అయినా అధికారులు పట్టించుకోవడంలేదని వైస్ ఎంపీపీ పోలీసు రాజులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. టెండర్ పూర్తయి మూడు సంవత్సరాలు గడిచినా పనులు కాకపోవడమేంటని ప్రశ్నించారు. వెంటనే పనులను పూర్తిచేసే విధంగా చూడాలని ఎంపీపీ సాయిలు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నిబద్ధతతో పనులు నిర్వహించాలన్నారు. సర్వసభ్య సమావేశానికి ఆర్ అండ్ బి అధికారులు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్, వ్యవసాయ అధికారి మల్లేశం పలువురు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేసి అభివృద్ధికి కృషి చేయాలి

- ఎంపీపీ తాండ పాండుగౌడ్



నవతెలంగాణ-మర్కూక్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మర్కూక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కూక్ ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారివారి నివేదికలను సభ ముందు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మర్కూక్ ఎంపీడీవో ప్రవీణ్, తహశీల్దారు చంద్రశేఖర్ రావు, ఏవో నాగేందర్ రెడ్డి,ఎంపీవో రాజలింగం, కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెర, ఎంపిటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, ఎంపీటీసిలు గోలి నరేందర్, లక్ష్మీ నర్సమ్మ, తుమ్మ ధనలక్ష్మి, సర్పంచులు ప్రవీణ్, నర్సింలు, భాస్కర్, ఆశోక్, బాగ్య,గాయత్రి, ఏంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల ఏఈలు తిర్మల్ రెడ్డి, సుదీర్, స్వాతి, పాషా, డా,,దీపా, పశు వైద్యాధికారి రమేశ్, ఐకెపి ఎపిఎం కిరణ్, ఐసిడిఎస్ సూపర్ వేజర్ దుబేరరాణి, ఉపాదిహామీ ఈసీ రాజు, అటవీ శాఖ సిబ్బంది జ్యోతి, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది ప్రభాకర్, నర్సింలు, ఆర్టీసి మార్కెటింగ్ శాఖ అధికారి స్వాతి, జగన్ తదితరులున్నారు.

యాసంగి నారు మడిలో సస్యరక్షణ చర్యలు



నవతెలంగాణ-మర్కూక్

యాసంగి నారు మడిలో సస్యరక్షణ చర్యలు రైతు యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం తగ్గుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా నారు మడులలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. నారు పోసుకునే ముందు నారు మడికి సరిపడా సుమారు 2 నుంచి 3 క్వింటాళ్లు బాగా మాగిన పశువుల ఎరువు లేదా కోళ్ళ ఎరువు, కిలో జింక్ సల్ఫేట్ తప్పని సరిగా వేసుకోవాలన్నారు. భాస్వరాన్ని రెట్టింపు మోతాదులో వేసుకోవాలని, రాత్రిపూట నారుమడిలో నీళ్ల లేకుంటే చలి ప్రభావం మొక్కలపై తగ్గుతుందన్నారు. కాబట్టి ప్రతిరోజూ ప్రొద్దున వెచ్చని నీటిని పెట్టి సాయంత్రం తీసివేయాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో పలుచని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ ఎరువుల సంచులతో కుట్టిన పట్టాలను సాయంత్రం వేలలో కప్పి ఉదయం పూట తీసివేయాలన్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు 10డిగ్రీల కంటే తగ్గిన ప్పుడు చలి తీవ్రత పెరిగి నారు ఎర్రబడడం, సరిగ్గా ఎదగకపోవడం పంట కాలం పెరిగిపోవడం, పోషకలోపాలు ముఖ్యంగా జింక్ లోప లక్షణాలు కనిపించే అవకాశం ఉన్నదన్నారు. జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయని, ఈ లోప నివారణకుగాను లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఇఫ్కో సిద్దిపేట జిల్లా ఎం.డి చంద్రబాబు నాయుడు మాట్లాడుతు రైతులు తప్పనిసరిగా నానో యూరియాను వాడాలని, దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు మంచి దిగుబడులో పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్, రైతులు తదితరులున్నారు.

సిద్దిపేట నగర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

హిందు వాహిని రాష్ట్ర శాఖ సూచన మేరకు సిద్దిపేట నగర కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు బస్వరాజు సత్యం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగర అధ్యక్షునిగా బి లక్ష్మణ్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మెరుగు అజయ్, నవీన్, మహేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం.భాను ప్రకాష్, వి.శ్రీనివాస్, సదన్ రెడ్డి, సుమంత్, నంద కైలాస్, శంకర్, లాలూ ప్రసాద్, ప్రదీప్, సంజయ్‌లను ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కిరణ్ కుమార్, జిల్లా అడ్వకేట్ ప్రముఖ్ ప్రదీప్ కుమార్, కార్యాలయ ప్రముఖ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుపై అపోహలొద్దు



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుపై ప్రజలకు అపోహలొద్దని ఎన్ఎస్‌యూఐ జిల్లా కన్వీనర్ తాళ్ళ కరుణాకర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాసన సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఎన్నికల మెనిపేస్టో అమలుపై ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నారని, 100రోజుల్లో అన్నింటిని తప్పనిసరిగా అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారంటిలతో పాటు, రైతులకు రెండు లక్షలరు ఋమాఫీ చేస్తుందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్ష ల సహాయం, 18 సంవత్సరాలు నిండిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిసిటి స్కూటర్ వంటి ప్రతి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా నేరవేరుస్తారన్నారు.

అన్ని రంగాల్లో వార్డు అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు కౌన్సిలర్ అల్వాల బాలేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు మురికి కాలువలు పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కృషితో నిధులు విడుదలైనట్లు ఆయన గుర్తు చేశారు. వార్డులో మరిన్ని పనులు మిగిలి ఉన్నాయన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 2014 నుంచి 2023 వరకు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండటంవల్ల అభివృద్ధి సాధ్యమైందని ఆయన తెలిపారు. అభివృద్ధియే లక్ష్యంగా వార్డులో పనులు చేస్తున్నామన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మాణాత్మంగా బలోపేతం చేయాలని జిల్లా ఇంఛార్జి మల్లిగారి యాదగిరి కోరారు. ప్రెస్ క్లబ్‌లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం చాలా కీలక దశకు చేరిందన్నారు. 30 ఏళ్లుగా మాదిగ, ఉప కులాల హక్కుల కోసం పోరాడుతూనే సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో పోరాడుతుందన్నారు. సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందన్నారు. ఈ సమయంలో జాతి భవిష్యత్ కోసం మాదిగ అంతా ఏకం అయి ఉద్యమం వైపు కదలాలని కోరారు. ఈ నెల 17 నుంచి జిల్లాలోని ప్రతి మండలంలో మండల కమిటీలు ఎన్నుకొని గ్రామ స్థాయిలో నిర్మాణం చేసి ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జెర్రీ పోతుల లత, ఎంఈఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెబర్తి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఇంఛార్జి సామ్రాట్ ప్రకాష్, ఎంఎస్‌పి సిద్దిపేట అసెంబ్లీ ఇంఛార్జి పెర్క పర్వారాములు, నాయకులు కొలిమి మల్లేష్, సుంచు రమేష్, పవన్ కళ్యాణ్, అంజి, రమేష్, మహేష్, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 16 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మాజీ మంత్రిని కలిసిన బీఎస్ఆర్ శ్రేణులు



నవతెలంగాణ-బెజ్జంకి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, తన్నీరు గౌతమ్ రావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బోయినిపల్లి శ్రీనివాస్‌రావు మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఏడవ సారి సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన్నీరు హరీశ్‌రావు ఎన్నికవడం హర్షణీయమని బీఎస్ఆర్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజాదరణ మరింత పొందటానికి కృషి చేయాలన్నారు. ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ సాధ్యమైన మేరకు బీఆర్ఎస్ శ్రేణులు పని చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు సూచించినట్టు శ్రీనివాస్ రావు తెలిపారు. మాజీ మంత్రిని తోటపల్లి గ్రామ వార్డ్ సభ్యుడు శంకర్, బీఆర్ఎస్ నాయకులు మాశం బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జునస్వామిని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు స్వామి లడ్డు ప్రసాదం అందజేసి శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆమె కొమురవెల్లిలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి డంపింగ్ యార్డ్‌లో నీళ్ళు నిలిచి ఉన్నందున దాన్ని దేవస్థానం స్థలంలోనే నీళ్ళు నిలువలేని చోటుకు మార్చాలని అధికారులకు సూచించారు. జాతరలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కొమురవెల్లిలోని ప్రైమరి స్కూల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ దేవకీ దేవి, ఎంపీడీఓ అనురాధ, టెంపుల్ ఈఓ బాలాజీ, జడ్పీటీసీ సిద్దప్ప, టెంపుల్ సూపరెంటెంట్ నీల శేఖర్, కార్యదర్శి లోకేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అక్షయ



నవతెలంగాణ-దుబ్బాక

తమిళనాడులో ఈ నెల 25వ తేదిన జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని కే.అక్షయ పాల్గొననున్నారని పీఈటీ నరేష్ తెలిపారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కే.అక్షయ గత అక్టోబర్ నెలలో మహబూబ్‌నగర్‌లో జరిగిన ఎస్ జీ ఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. పాఠశాలకు, దుబ్బాక ప్రాంతానికి ఖ్యాతిని పెంచుతున్న అక్షయను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, తొగుట సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు ప్రజాపోరాటల నుంచి పార్లమెంటరి వ్యవస్థ వైపు సాగిన సీతక్క ప్రయాణం నేటి యువతకి ఆదర్శమన్నారు. ప్రజా సమస్యలు తెలిసిన ప్రజాప్రతినిధిగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట మండలాల్లోని అన్ని గ్రామాలలో వ్యవసాయ బావులకు శనివారం విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావులు వేరువేరుగా శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్త్యాల 11 కెవి సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ మరమ్మతులు ఉన్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ బావులకు త్రీఫేస్ సప్లై ఉండదని వారు తెలిపారు. సింగల్ ఫేస్ సప్లై ఉంటుందని, కాబట్టి రైతులు ఎవరు విద్యుత్ వైర్లను తాకరాదని వారు కోరారు. విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించాలని వారు కోరారు.

రైతులకు అందుబాటులో పీఏసీఎస్ చైర్మన్




నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా పనిచేస్తున్న నాయకుడు పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి సేవలు మరువలేనివి అని ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటిసి లక్ష్మీ లింగం అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగా రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ధరకు పరిధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా వారి సమస్య పరిష్కారం కోసం రాజలింగారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. గ్రామ గ్రామాల్లో విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే రాజలింగారెడ్డి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు వివిధ గ్రామాల సర్పంచులు కిష్టయ్య, స్వరూప బుచ్చయ్య, భాగ్య లక్ష్మి చిరంజీవి, సుగుణ ఎంపీటీసీ నర్సింలు, శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు హైమద్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మాజీ మంత్రి ఈటెల రాజేందర్



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్రంలో బీజేపీ పార్టీ అజేయ శక్తిగా ఎదిగిందని ప్రస్తుతం జరిగిన ఎన్నికలు రేపటికి పునాది అయ్యాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. గెలుపు ఓటములు సహజమైనప్పటికీ తక్కువ సమయంలో ఎక్కువ ఓట్లు సాధించుకున్నామన్నారు. ఇది మన విజయం కాదని ప్రజల విజయమని పేర్కొన్నారు. ప్రతి గల్లీలో, ప్రతి గ్రామంలో నాయకుడై బీజేపీకి ఓట్లు వేయించారని అన్నారు. టెక్నికల్‌గా ఓడిపోయినప్పటికీ ధర్మం గెలిచిందన్నారు. ప్రజాస్వామ్యం గెలిచిందని గజ్వేల్ ప్రజలు గెలిచారని అన్నారు. కేసీఆర్ అధికార దుర్వినియోగం బెదిరింపులు గెలిచాయి తప్ప కేసీఆర్ గెలవలేదన్నారు. తెలంగాణ వస్తే పైరవీలు పోతాయని, అప్రజాస్వామిక పద్ధతులు అంతమవుతాయనుకున్నాము కానీ అవి ఏమీ జరగలేదన్నారు. కేసీఆర్ తొమ్మిదిన్నర ఏళ్లలో ఏ గ్రామానికి వెళ్లలేదని ఫామ్ హౌస్‌లోనే ఉన్నాడన్నారు. దేశంలో ఆకలికి పరిష్కారం చూపిన ఘనత ప్రధానమంత్రి మోదీకి దక్కుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు ప్రపంచ చిత్రపటంలో దేశం గొప్పతనం చాటిచెప్పే ఎన్నికలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన రోజు 11వ స్థానంలో ఉంటే ప్రస్తుతం మూడవ స్థానంలో ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కొట్లాడారో పార్లమెంట్ ఎన్నికల్లో అలాగే పార్టీ కోసం కష్టపడి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అన్ని వేళల కార్యకర్తలకు అండగా నిలబడతానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శశిధర్ రెడ్డి, నర్సింలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి
- వాగ్దానాలు ఇచ్చి మోసం చేసి గద్దె దిగిన బీఆర్ఎస్
- సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల తరుపున పోరాడేది, ప్రజా సమస్యలపై పాలకులను నిలదీసేది, ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో సీపీఎం కార్యకర్తలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రజల తరపున పోరాడేది, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేది కేవలం కమ్యూనిస్టులే అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వ పథకాల అమలు విషయంలో శ్రద్ధ పెట్టకుండా, ఎన్నికల మేనిఫెస్టోలో అమలు కాని వాగ్దానాలు ఇచ్చి మోసం చేసి అధికారం నుంచి గద్దె దిగిన బీఆర్ఎస్ చరిత్రను ప్రజలు గమనించారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితిలో లేరని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యాప్త సమస్యలపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, నాయకులు దేవేందర్ రెడ్డి, తేలు ఇస్తారి, పోలోజు శ్రీహరి, మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, ఇపకాయల శోభ, ఎల్లయ్య, దర్శనం రమేష్, రేపాక కుమార్, రాళ్లబండి భాస్కర్, శ్రీకాంత్, బోయిని మల్లేష్, మల్కని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో చేయిస్తున్న వెట్టి చాకిరి ఆపేదేవరూ

- బడి సమయంలో విద్యార్థులతో పనులు
- అధికారుల పర్యవేక్షణ కరవు అంటున్న విద్యార్థి సంఘాల నాయకులు
- సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- దుబ్బాక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కళాశాలలో ఘటన



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

దుబ్బాక మున్సిపాల్టీ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కాలేజీలో పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా 20 మంది రెగ్యులర్ స్టాఫ్, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే పాఠశాలలో చదువుకునేందుకు వచ్చే విద్యార్థులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థుల చేత పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



పాఠశాలలో ప్లంబర్ పనిచేసే వ్యక్తి షాదుల్ తోపాటు ఇద్దరూ విద్యార్థులు పాటు నిచ్చెన పట్టుకున్న సన్నివేశం క్షుణ్ణంగా కనిపిస్తుండగా ఓ విద్యార్థి పాఠశాలలో ఉన్న మూత్రశాలల స్లాబ్ పైకి విద్యార్థి ఎక్కి నీటికి సంబంధించిన గేట్ వాల్ చెడిపోవడం పట్ల గత కొన్ని రోజులుగా నీటి కొరత ఏర్పడిందని విద్యార్థులు చెబుతున్నారు. అయితే ట్యాంక్‌కు సంబంధించిన ట్యాబ్ వాల్‌ని ప్లంబర్ షాదుల్ బిగించాల్సి ఉండగా ఏడో తగరతి చదువుతున్న రాంచరణ్ అనే విద్యార్థితో ప్లంబర్ ఆ పని చేయించి గేట్ వాల్ బంద్ చేయించాడు. విద్యార్థులతో పని చేయిస్తున్న ఫోటో శుక్రవారం 'నవతెలంగాణ' కెమెరాకు చిక్కింది. దీంతో ఆ విషయాన్ని కాస్త పాఠశాల సిబ్బంది దృష్టి తీసుకెళ్లగా రఫీ అనే ఉపాధ్యాయుడు విద్యార్థుల వద్ద వివరాలు సేకరిస్తున్న జర్నలిస్టులపై మీరెవరు? మిమ్మల్ని ఎవరు లోనికి రానిచ్చారు. పర్మిషన్ ఉందా? అంటూ అవహేళన చేశాడు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని తోటి సిబ్బంది అయినా హమీద్‌కి చెప్పాడు. ప్రభుత్వం ఓ పక్క గురుకుల, మైనార్టీ పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నా ఇక్కడున్నా అధికారుల నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నావారిపై కఠినతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు ఆ విద్యార్థికి ఏదైనా జరగరాని ఆపాయం జరిగితే బాధ్యులు ఎవరూ, ఇలాంటి పనులతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దెబ్బతినే పరిస్థితి ఉందని పలువురు అంటున్నారు. ఈ సమస్యపై పూర్తి వివరాల కోసం 'నవతెలంగాణ తెలుగు దినపత్రిక' రంగంలోకి దిగి వివరాలను ఆరా తీసి వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ విషయంలో ప్లంబర్‌ని ప్రిన్సిపల్ పిలిచి విచారించగా పొంతన లేని సమాధానం ఇస్తూ నీళ్ల మింగాడు. మూడుసార్లు నిచ్చెన ఎక్కి దిగి అలసిపోయా అందుకే పిల్లోడిని పైకి ఎక్కించానని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం సర్వత్ర దుబ్బాకలో చర్చగా మారింది. దుబ్బాక మైనార్టీ పాఠశాలలో ఇంతటి వ్యవహారం నడుస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

విద్యార్థులతో వెట్టిచాకిరి చట్టరీత్యా నేరం

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సాధిక్



విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం చట్టరీత్యా నేరం. పనులు చేయించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ సాధిక్ డిమాండ్ చేస్తున్నాం. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఇందుకు కారణంగా కనిపిస్తుంది. ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాఠశాల ప్రిన్సిపల్, ఎంఈఓ, డిఈవో, డి.ఐ.ఈ.ఓ ఎంతైనా ఉంది. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పే సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం

ప్రిన్సిపల్ విమలా రెడ్డి

విద్యార్థులతో పాఠశాల సిబ్బంది పని చేయించిన విషయం తమ దృష్టికి వచ్చింది. విద్యార్థులతో ఎందుకు పని చేయించారో ప్లంబర్ షాదుల్‌నీ పిలిచి విచారించి పూర్తి ఆరా తీస్తున్నాం. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని షాధుల్‌నీ హెచ్చరించాం.

గ్రామాభివృద్ధికి సర్పంచుల సేవ వెలకట్టలేనిది

- ఎంపీపీ శ్రీదేవి రాంచందర్ రావు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గ్రామ అభివృద్ధి సర్పంచుల సేవ వెలకట్టలేనిదని ప్రజల సంతోషమే తన సంతోషంగా భావించి నిరంతరం గ్రామ అభివృద్ధికి సేవ చేసే వ్యక్తి సర్పంచ్ అని ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు అన్నారు. శుక్రవారం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన మండల స్థాయి అధికారులు వారి శాఖల వారీగా సాధించిన ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల సర్పంచ్లు విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందని ప్రభుత్వం మాఫి చేసే వరకు కట్టబోమన్నారు. గ్రామాల వారీగా కోతులు, అడవి పందుల ఇబ్బంది తీవ్రంగా ఉందని వాటి సమస్యలు పరిష్కరించేలా చూడాలని అటవీ శాఖ అధికారులను కోరారు. రావురుకుల గ్రామంలో నీటి ట్యాంక్ లీకేజీ ఉందని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బస్సులు ప్రజలకు అందుబాటులో లేవని గ్రామాలకు సరైన సమయంలో బస్సులు నడపాలని కోరారు. అనంతరం పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లో గత ఐదు ఏళ్లుగా హరీశ్ రావు చొరవతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పదవిలో ఉంటూ గ్రామంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, అభివృద్ధిని అధికారులు,ప్రజాప్రతినిధులతో పంచుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. అనంతరం ఎంపీపీ శ్రీదేవిచందర్రావు మాట్లాడుతూ సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజలు, అధికారుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకున్నారన్నారు. ఒక కుటుంబంలా గ్రామంలో బాధ్యతలు నిర్వర్తించారన్నారు. సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుమారస్వామి, ఎమ్మార్వో సలీం, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచులు హంస కేతన్ రెడ్డి, బిక్షపతి, సదాశివారెడ్డి, నరేష్ గౌడ్, రమేష్, వీణ దశరథం, భాగ్యలక్ష్మి బాలయ్య, కవిత రవీందర్, లక్ష్మీ మల్లయ్య, ఎల్లవ్వ, ఎంపిటిసిలు బాబు, ఎల్లం, జ్యోతి దేవేందర్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించాలి

- ఎలక్షన్లలో నమోదైన కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలి
- సీపీ.ఎన్. శ్వేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గంజాయి, డ్రగ్స్ తదితర ఇతర మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించాలని, అమ్మే వారిపై నిఘా పెట్టి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ.ఎన్. శ్వేత పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో ఆమె జిల్లా పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న ఎలక్షన్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాన్ బేయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయాలని, కోర్టులో పెండింగ్ గ్రేవ్ ట్రయల్ కేసులు డిస్పోజల్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల 15 నుంచి 20 లోపు ఇన్వెస్టిగేషన్ చేసిన కేసులలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేదించాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులు, దొంగతనాల కేసులను త్వరగా చేధించాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, ఎసిపిలు సతీష్, రమేష్, సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



జీఓ 59ను అమలు చేయాలి

రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



59 జీఓ అమలు చేయాలని రెండవ వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో 2500 మందికి పైగా 59 జీఓ ప్రకారం డబ్బులు సైతం చెల్లించారని కేవలం 200 మంది మాత్రమే జీఓ ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారన్నారు. మిగిలినవారికి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని బొల్లారంలో ముఖ్యంగా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, దినసరి కూలీలు సైతం బంగారం తాకట్టు పెట్టి 59 జీఓ ప్రకారం డబ్బులు సైతం చెల్లించారన్నారు. వారిని ఇంత వరకు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే 59 అమలు చేయాలని కోరారు. గతంలో చాలా సార్లు ఈ విషయమై అధికారులు సైతం తాము విన్నవించామని పేదలు ఎంతో ఆశతో 59 జీఓ అమలవుతుందని ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే 59 జీఓను అమలు చేయాలని ఆమె కోరారు.

23న రైతు దినోత్సవానికి తరలిరావాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట కార్యాలయంలో డిసెంబర్ 23వ తేదిన నిర్వహిస్తున్న రైతు దినోత్సవ కార్యక్రమానికి రైతులంతా పెద్దఎత్తున తరలిరావాలని తెలంగాణ మంజీర రైతుసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డిలు కోరారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తమ రైతులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఒక్క సమావేశంలో పలుగొన్న రైతు నాయకులు జలీల్, ఈశ్వరప్ప, రవి, యాదయ్య, అబ్బాల్ తదితరులు పాలుగొన్నారు.

